# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 301 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.20.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# నూగురు వెంకటాపురంలో రిజర్వ్ ఫారెస్ట్ భూముల అక్రమ ఆక్రమణ

## అక్రమ భూకబ్జా - రైతులు జీవితాలతో చెలగాటం









హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండలంలో లోని సుడిబాక గ్రామ సమీప ప్రాంతంలో జీడి మామిడి (కూపు ) మరి కాల,వద్దగల 100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూమిని అక్రమంగా ఆక్రమించిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. టీఆర్ఎస్, పార్టీకి చెందిన గోడవర్తి నరసింహమూర్తి, ఆయన అనుచరుడు ముడుంబా, శ్రీనివాస్ కలిసి ఈ భూకబ్జా అక్రమాలను నడిపించారని హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

అక్రమ భూకబ్జా - చట్ట ఉల్లంఘన స్పష్టంగా కనిపిస్తోంది

ఈ భూకబ్జా కేవలం ప్రభుత్వ భూమి ఆక్రమణ మాత్రమే కాకుండా, వివిధ చట్టాలను ఉల్లంఘించేలా జరుగుతోంది. చట్ట ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్ భూమి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందనీ, దానిని అనుమతి లేకుండా ఎవరైనా ఆక్రమించడం నేరమని స్పష్టం. అయితే, ఈ కేసులో నరసింహమూర్తి మరియు శ్రీనివాస్ బినామీ పేర్లతో తప్పుడు పాస్‌బుక్‌లు పొందించి, అక్రమంగా భూమిని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు.

1/70 యాక్ట్ ఉల్లంఘన

భారత రాజ్యాంగంలోని 1/70 యాక్ట్ ప్రకారం, ఏజెన్సీ ప్రాంతాల్లో భూమిని గిరిజనేతరులు కొనుగోలు చేయడం పూర్తిగా నిషేధించబడింది. అయితే, ఈ కేసులో నిబంధనలను పూర్తిగా విస్మరించి, అక్రమ రీతిలో భూమిని పొందారు.

5వ షెడ్యూల్ ఉల్లంఘన

భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం, గిరిజన ప్రాంతాల్లో భూసంబంధిత నిబంధనలు ప్రత్యేకంగా అమలవ్వాలి. కానీ, ఈ భూకబ్జా చర్యలు ఆ నిబంధనలను ధిక్కరించేవిధంగా ఉన్నాయి.

రైతులకు తీవ్ర నష్టం - ఆర్థిక మోసం

ఈ అక్రమ భూకబ్జా వ్యవహారం రైతులకు తీవ్రంగా నష్టం కలిగించేలా ఉంది. అక్రమంగా భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకుని, తప్పుడు పాస్‌బుక్‌లు సృష్టించి, బ్యాంకుల నుంచి కోట్ల రూపాయల రుణాలను పొందారు. ఈ మొత్తాలను రైతులకు సహాయంగా అందించాల్సింది పోయి, అధిక వడ్డీకి రుణాలుగా ఇచ్చి మోసం చేస్తున్నారు. రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తున్నారు.

నకిలీ విత్తనాల స్కామ్ - 25 కోట్ల రూపాయల భారీ కుంభకోణం గోడవర్తి నరసింహమూర్తి మరియు ముడుంబా శ్రీనివాస్ కలిసి ప్రముఖ విత్తనాల కంపెనీ "సింజంట" పేరుతో నకిలీ మొక్కజొన్న విత్తనాల స్కామ్‌ను అమలు చేశారని ఆరోపణలు ఉన్నాయి.

2021-2023 మధ్య జరిగిన భారీ మోసం

సింజంట కంపెనీ ద్వారా రైతులకు నష్టపరిహారం కింద ప్రతి ఎకరాకు ?1,50,000 అందించాల్సి ఉండగా, రైతులకు కేవలం ?10,000 మాత్రమే ఇచ్చారు.

మిగతా మొత్తాన్ని తాము స్వాహా చేసుకున్నారు.

కంపెనీ అధికారులకు లంచాలు ఇచ్చి అక్రమ లావాదేవీలు

కంపెనీలోని ముఖ్య ఉద్యోగికి ?50 లక్షల విలువైన కారు బహుమతిగా ఇచ్చి, స్కామ్‌ను సులభతరం చేశారు.

నకిలీ విత్తనాల ద్వారా రైతులను మోసం చేసి కోట్ల రూపాయల లాభాలు పొందారు.

రైతుల ఆత్మహత్యలకు కారణం

నకిలీ విత్తనాల వల్ల పంటలు పూర్తిగా నష్టపోయి, రైతులు తీవ్ర ఆర్థికంగా నష్టపోయారు. 2025లో కూడా ఇదే విధంగా నకిలీ విత్తనాల సరఫరా కొనసాగితే, మరిన్ని రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంటుందని అంచనా. సామాన్య వ్యక్తిగా మొదలై, కోట్ల రూపాయల అక్రమ సంపదను కూడబెట్టుకున్న నరసింహమూర్తి

గతంలో - సామాన్య వ్యాపారి

1989-1991 కాలంలో గోడవర్తి నరసింహమూర్తి కేవలం కూరగాయలు అమ్ముకునే వ్యక్తిగా జీవనం సాగించాడు. సాధారణ ఆదాయంతో చిన్న స్థాయిలో వ్యాపారం నిర్వహించేవాడు.

ప్రస్తుతం - అక్రమ వ్యాపార సామ్రాజ్యం

తక్కువ కాలంలోనే 100 ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకుని, కోట్లు సంపాదించాడు.

అధికారులను, రాజకీయ నాయకులను లంచాలతో తనవశం చేసుకుని అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నాడు.

ప్రభుత్వం తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు

ఈ అక్రమ భూకబ్జా, విత్తనాల స్కామ్‌పై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

1. పీ.డి.యాక్ట్ నమోదు చేసి, నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్‌లను అరెస్టు చేయాలి వీరు చట్ట విరుద్ధంగా భూకబ్జా, విత్తనాల కుంభకోణం, అధిక వడ్డీకి రుణాలు ఇచ్చే అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. వీరి చర్యలపై పీ.డి.యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.

2. సీబీఐ విచారణ జరిపించాలి ఈ భూకబ్జా, నకిలీ విత్తనాల స్కామ్‌లో పాలుపంచుకున్న అధికారులపై పూర్తి స్థాయిలో సీబీఐ దర్యాప్తు జరిపించాలి. అధికారుల సహకారం లేకుండా ఇంత భారీ స్కామ్ జరగడం అసాధ్యం.

3. రైతులకు నష్టపరిహారం అందించాలి నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే తక్షణమే నష్టపరిహారం అందించి, వారికి న్యాయం చేయాలి. రైతులను మోసం చేసిన నరసింహమూర్తి మరియు అతని అనుచరుల నుంచి మొత్తం నష్టం వసూలు చేయాలి.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ఈ అక్రమ లావాదేవీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి అక్రమ కుంభకోణాలు కొనసాగితే రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రజలు, రైతులు, పౌరసమాజం ఐక్యంగా నిలబడి ఈ అవినీతిని ఎదిరించాలి. రాష్ట్రంలోని భూకబ్జా, విత్తనాల కుంభకోణాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. రైతుల భవిష్యత్తును కాపాడే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి!

## సీఎంపై ఇంత తొందరగా వ్యతిరేకత వస్తుందనుకో లేదు కేసీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

టీజీ ప్రజలు సంక్షేమ పథకాలను చూసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లేశారని కేసీఆర్ అన్నారు. ఈ సీఎంపై ప్రజల్లో ఇంత తొందరగా వ్యతిరేకత వస్తుందనుకోలేదని చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. తెలంగాణ మళ్లీ వెనక్కి వెళ్లిపోతోందని పార్టీ నేతలతో అన్నారు. నెలకు ఒక్కో అంశంపై పోరాటం చేయాలని సూచించారు.

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ. దేశ నిర్మాణానికి తొలి అడుగు ఓటింగ్ అని. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఎలక్టర్‌గా మారాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎల్లప్పుడూ ఓటర్లు ఓటు వేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఎన్నికల చట్టాలు, నియమాలు అందులో జారీ చేసిన సూచనల ప్రకారం, భారత ఎన్నికల సంఘం ఎల్లప్పుడూ ఓటర్లతో ఉంటుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ హాస్టళ్ల పై రెండు వారాల్లో నివేదిక ఇవ్వండి

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 19 అడిషనల్ అడ్వకేట్ జనరల్‌కు హైకోర్టు ఆదేశాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ వివరాల పై రెండు వారాల్లో నివేదికలు ఇవ్వాలి వాస్తవ పరిస్థితులను నివేదిక రూపంలో అందించాలని నిపుణుల కమిటీని ఆదేశిస్తామని పేర్కొన్న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలు, పాఠశాలల భవనాల నిర్వహణ, వసతుల పై న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు ధర్మాసనం రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో వసతులపై నిపుణులతో కమిటీని నియమిస్తామని వెల్లడించిన తెలంగాణ హైకోర్టు వెల్లడించింది 9 వేలకు పైగా





వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు లేవని, ప్రభుత్వం వసతులు కల్పించడం లేదని తన వాదనలలో తెలిపిన చిక్కుడు ప్రభాకర్ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసిన కోర్టు.

## 'బుక్' పాలిటిక్స్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఇప్పుడిదే ట్రెండ్ నడుస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి. జాతీయ ప్రధాని కార్యదర్శి లోకేశ్ 'రెడ్' బుక్ మెయింటేన్ చేస్తున్నామని ప్రకటించారు. తమను ఇబ్బంది పెట్టిన వారి భరతం పడతామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్న బి.ఆర్.ఎస్ ఎం ఎల్ సి, కవిత కూడా ఇటీవల 'పింక్' బుక్ అంటూ వ్యాఖ్యానించారు. తాజాగా బిజెపి ఎంపీ ఈటల 'కాషాయ' బుక్ మెయింటేన్ చేస్తున్నట్లు చెప్పారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే.



నివాస్ న్యూస్ ప్రతినిధి

మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా జుబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారు.. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలోని ప్రతి స్త్రీని తన సోదరిలా శివాజీ మహారాజ్ భావించారని, అన్ని వర్గాల వారిని సమానంగా ఆదరించిన గొప్ప యోధుడు అని అభివర్ణించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈనెల 21న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి వాకిటి మధు

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ శుక్రవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు మఖ్తల్ నియోజకవర్గం లోని 7 మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటలకు సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంటారని, మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగం తల్లీబిడ్డల కేంద్రం)తోపాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇన్ చార్జి మంత్రి దామోదర ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని, పెద్ద ఎత్తున మఖ్తల్ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్



నివాస్ న్యూస్ నర్సంపేట

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నర్సంపేట మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి లు అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ను హారతితో ఆహ్వానించగా బీసీ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హైస్కూల్లు, జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి మొదటి సారి జరుగుతున్న ఈ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నన్ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి మరుపల వీరస్వామి, జిల్లా నాయకులు నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ అధ్యక్షురాలు ముంజలక్ష్మి, నల్లబెల్లి మండల నాయకులు నీల సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్, కొడకండ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా ప్రణీత్, వడ్లమూడి గీతాంజలి నగర సంఘటన కార్యదర్శి సాయి కుమార్ నగర సంయుక్త కార్యదర్శులు వీర భద్ర,అజయ్ జోనల్ ఇంఛార్జిలు కార్తిక్, నాగశేషు, నందన్, చేతన్,చరణ్ కుమార్,హిమగిరి సాయి, సాయి భార్గవ్, చల్లా కార్తిక్, అర్జున్ తదితరులు పాల్గోన్నారు.

## బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసేలా కేంద్ర బడ్జెట్... సీపీఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి.



నివాస్ న్యూస్ నర్సంపేట

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని దాని నిరసిస్తూ ఈ రోజు నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పది సంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వంలీ. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని .బిజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని .కేంద్రానికి మద్ధతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమం లో సీపీఎం పట్టణ కార్యదర్శి , హన్మకొండ శ్రీధర్,పట్టణ నాయకులు గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, బుర్రి ఆంజనేయులు, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ ,కార్తీక్ అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక చెక్ పోస్ట్ స్థలం ఆక్రమణలకు చర్యలు

అశ్వారావుపేట : అడవులు పునరుద్ధరణకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం అని డీసీఎఫ్( డిప్యూటీ కన్సర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్స్) కే.దామోదర్ రెడ్డి తెలిపారు.ఇందుకు పలు నర్సరీల్లో 5 లక్షలు మొక్కలు పెంచుతున్నాం అని అన్నారు. స్థానిక ఫారెస్ట్ రేంజర్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న అటవీ నర్సరీ ని బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకర్లు సమావేశంలో మాట్లాడారు. నూతనంగా అటవీశాఖ జీ సీపీ( గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రాం) క్రింద అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి లోని రిజర్వ్ ఫారెస్ట్ లో గతేడాది 50 హెక్టార్ల లో అన్ని రకాల కలప జాతి మొక్కలను పెంచుతున్నాం అని అన్నారు. ఈ ఏడాది అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో మొక్కలు పెంపకానికి సిద్ధం చేసినట్లు వివరించారు.అదే "కంప" పథకం నిధులతో స్వాధీనం చేసుకున్నపోడు భూములు లో అటవీ అభివృద్ధి చర్యలకు ప్రణాళికలు అమలు చేయనున్నామని తెలిపారు. 500 హెక్టార్ల వరకు పోడు భూములు స్వాదీనం చేసుకున్నామని అన్నారు. వీటిలో 135 హెక్టార్లలో ప్లాంటేషన్ ల కోసం టేకు, వెదురు,ఇతర కలప జాతి మొక్కలు ఉన్నాయని,అలాగే కొత్తగా తునికి స్మగ్లింగ్ ఎక్కువ అవుతుందని, నియంత్రణకు నిఘా పటిష్టం చేసినట్లు వివరించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరసిస్తూ వామపక్షాల సిపిఐ సిపిఎం ధర్నా



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆత్మకూరు మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా పాపపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు కూలీలు పేదలకు వ్యతిరేక బడ్జెట్ గా ఉందని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టానికి కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని దేశంలో 40 శాతం ఉన్న వ్యవసాయ కూలీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని రైతులకు సబ్సిడీలు పెంచాలని ఈ బడ్జెట్లో అంబానీ ఆదాని వంటి కార్పొరేట్లకు ఆరు లక్షల కోట్లు సబ్సిడీలు ఇచ్చారని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉందని అనడానికి ఇదే నిదర్శనం అని ఇప్పటికైనా కార్పొరేట్లపై పన్నులు వేయాలని ఆ రకంగా సమాజంలో ఉన్న అంతరాన్ని తగ్గించాలని కేంద్ర బడ్జెట్లో సవరణలు చేయకుంటే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు సిపిఐ మండల కార్యదర్శి రాబర్ట్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీహరి మోస సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ప్రసాద్ సామెల్ మరియు వాపక్ష పార్టీల నాయకులు నరసింహ శెట్టి భారతీయుడు లక్ష్మీనారాయణ శెట్టి ఇస్మాయిల్ బాలకృష్ణ రాములు తదితరులు పాల్గొన్నారు

## 395 చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

### ఘనంగా భారీ బైక్ ర్యాలీ





నివాస్ న్యూస్ ప్రతినిధి వాకిటి.మధు

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం స్థానిక మక్తల్ పట్టణంలో ని చత్రపతి శివాజీ మార్గ్ వివేకానంద చౌరస్తా నందు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది వక్తలు మాట్లాడుతూ చిన్నతనం ఆరేండ్ల వయసులో గోమాతను కసాయిలు తీసుకొని వెళ్తుంటే అరచేత కత్తి పట్టి కసాయి చెయి నరికిన హిందుత్వ వాది తల్లి జీజాబై సమర్థ రామదాసు ఆధ్వర్యంలో స్త్రీల రక్షణకై హిందూ ధర్మ పరిరక్షణకై ఉద్భవించిన మహానుభావుడు అన్నారు తదనంతరం భారీ బైక్ ర్యాలీ ప్రారంభించడం జరిగింది పుర వీదూల గుండా బైక్ ర్యాలీ నిర్వహించరు తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు. పాలు. బ్రెడ్లు. పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహ కార్యదర్శి భీమ్ రెడ్డి. ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్. బజరంగ్ దళ్ పాలమూరు జిల్లా సప్తయిక్ మిలన్ సంయోజక్ భీమేష్. ప్రఖండ సంయోజక్ రాహుల్. పట్టణ ప్రముక్ మూర్తి. సాహ ప్రముక్ రామాంజనేయులు. గోరక్ష ప్రముక్ నాగరాజు. అక్షయ్. నవీన్. శివ. రాము. పీకే నరసింహ . పూల శ్రీను. అనంపల్లి రమేష్. వంశీ. వినయ్. చరణ్. రామకృష్ణ. అరుణ్. నరేష్. లచ్చి. నరసింహ. రాము. హరీష్. శ్రీను. అంజి. మణికంత. పవన్. బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మానసిక వికలాంగుల సమక్షంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు.







ఖమ్మం జిల్లా:-నివాస్ న్యూస్ ప్రతినిధి :-

ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో, మోఫి మానసిక వికలాంగుల సమక్షం లో ఖమ్మం ఎంపి రామసహాయం.రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు. అలాగే వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ గారు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ శ్రీ తొంబూరు.దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులు ఖమ్మం ఎంపి శ్రీ రామసహాయం. రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే భూక్యా.సురేష్ నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, ప్రియాంక,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయుకురాళ్ళు రాయల.కృష్ణ వేణి,ప్రతిభా రెడ్డి,సుకన్య, పి ఎస్ ఆర్ యూత్ అధ్యక్షులు దుంపాల.రవి కుమార్,ఎదులాపురం మున్సిపల్ నాయకులు కందుకూరు.వెంకట్నారాయణ, బుజంగ రెడ్డి,తోట.చిన్న వెంకట్ రెడ్డి,భాస్కర్,మోహన్, సంగయ్య, వెంకటేష్,శేష్ రెడ్డి,నగేష్,పుల్ల రావు,ఖాజామియా ,వెంకట్రములు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు





నివాస్ న్యూస్ నారాయణఖేడ్

మున్సిపల్ పట్టణ పరిధిలోని శివాజీ చౌక్ లో గల శివాజీ విగ్రహం వద్ద ఈరోజు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్, జ్ఞానోబారావు పాటిల్, గోవిందరావు , పండరి నాథ్ పాటిల్, సచిన్ పాటిల్ నాగల్ గిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆరో వార్షికోత్సవం

## ఆలయదాత బొద్దుల దివాకర్ త్రివేణి



**నివాస్ న్యూస్ నర్సంపేట**

నర్సంపేట పట్టణంలో 19 ఫిబ్రవరి 2025 బుధవారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం లో దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి ఆరో వార్షికోత్సవ మహా వేడుక మహా అన్నదానం వైభవంగా జరిగింది. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆరో వార్షికోత్సవ మహా వేడుకలు దేవాలయ దాత బోద్ధుల దివాకర్ తండ్రి బొద్దుల శేషయ్య జ్ఞాపకార్థకం నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామి మూలవిరాట్టు, పంచలోహ విగ్రహానికి అర్చకులు బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత శర్మ అవధాని సతీష్ తివారి ఫ్రాన్స్ శివ అంకిత్ ల పూజా విధానంలో పాలు పెరుగు తేనె చక్కెర పంచామృతాలు పసుపు కుంకుమ చందనం లచే బొద్దుల దివాకర్ కుటుంబ సమేతంగా అభిషేకాలుచేయగా నూతన పట్టు వస్త్రం తమలపాకు,, ఆకు గజమాలతో అలంకరణ చేయగా మంగళహారలతో శ్రీరామదూత స్వాగతం పలుకుతూ మధుర గానాలతో ఆలయం భక్తులు కరచాల ధ్వనులతో ఆంజనేయస్వామి భక్తి పరవశం చెందగా స్వామికి నైవేద్యం సమర్పించగా భక్తులకి మహా అన్నదానం నిర్వహించగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా ఆలయ దాత కుటుంబాన్ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవాలయ దాత బొద్దుల ఉదయమ్మ, దివాకర్, త్రివేణి నాగరాజు సౌమ్యశ్రీ అద్విత్ శేషాద్రి ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా రజని సైఫా సురేష్ దొడ్డ రవీందర్ గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య మాదారపు చంద్రశేఖరం వదినేపల్లి వెంకటేశ్వర్లు శారద బాల్నే సర్వేశం ఇరుకు కోటేశ్వరరావు చకిలం కృష్ణమూర్తి తక్కెళ్ళపెల్లి చలపతిరావు యుగంధర్ రావు శ్రీనివాస్ రావు,పాలకుర్తి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ పిన్న రామనాథం బండారుపల్లి చెంచారావు కళ్యాణి దొడ్డ వేణు మనోహర్ మల్యాల రాజు శ్రీలత ఆకుల ప్రభాకర్ కూచన రవీందర్ గాయకులు మండ వీరస్వామి సురేష్, ఆలయ గురుస్వాములు, గుమస్తా దేశి రాము భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అగ్నికి ఆహుతయ్యాయిన రెండు ఆర్టీసీ బస్సు






**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ**

మేడ్చల్ జిల్లా : కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. రెండు బస్సులు అగ్నికి ఆహుతయ్యాయి. డిపో ఆవరణలో బస్సులు పార్కింగ్ చేసిన ప్రాంతంలో 3కే/281రూట్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే పక్కన ఉన్న మరో పాత బస్సుకు కూడా మంటలు అంటుకోవడంతో ఆ బస్సు కూడా కాలిపోయింది. డిపో సిబ్బంది వెంటనే చర్లపల్లి ఫైర్ స్టేషన్కు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. డిపో ప్రహారీ పక్కనే పెట్రోలు బంకు ఉంది. సకాలంలో మంట లను ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని, విచారణ జరుపుతున్నామని డీఎం మహేశ్ తెలిపారు.

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిపై సస్పెన్స్ వీడింది. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తాను బిజెపి శాసనసభాపక్షం ఎన్నుకుంది. ఈమె రేపు సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇటీవల ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ 48 సీట్లు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకుంది.

# మృతుల కుటుంబాలను పరామర్శించి పూలమాలలు వేసిన బిఆర్ఎస్ నాయకులు.



**నివాస్ న్యూస్ నర్సంపేట**

ఖానాపురం మండలంలోని వేపచెట్టు తండా గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు బానోత్ రాజు మృతి చెందగా మృతదేహానికి నివాళులు అర్పించి,మృతిని కుటుంబ సభ్యులు కానిస్టేబుళ్లు బానోత్ యాకు,బానోత్ సంపత్, కరెంటు ఆపరేటర్ బానోత్ వెంకన్న ను పరామర్శించారు. ఖానాపురం గ్రామ వాస్తవ్యులు వేములపల్లి వెంకటేశ్వరరావు మృతిచెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఖానాపురం గ్రామ వాస్తవ్యులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేరుగు శ్రీనివాస్ గౌడ్ మృతిచెందగా నివాళులర్పించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ వేప చెట్టు తండా మాజీ సర్పంచ్ భూక్య పద్మావతి ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ , పార్టీ నాయకులు గుగులోతు బాలు నాయక్, బోడ పూలు నాయక్,మర్రి రామస్వామి,వల్లెపు శ్రీనివాస్, గంగాపురం రాజు,వడ్డె రాజశేఖర్, తేజావత్ రెడ్డి, భానోత్ బిక్షపతి,రాజు,లక్ష్మన్, భానోత్ విజయ్, హేమ, సంతోష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం నారా లోకేశ్ నిర్ణయం




**తిరుపతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

తిరుపతి పర్యటనలో కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలని నేతలకు పిలుపు తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని స్పష్టం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను శిరసావహిస్తూ. తన తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ కావాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయించనున్నారు. అందులో భాగంగానే నేడు తిరుపతిలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్. ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

పనిచేసే వారిని ప్రోత్సహిస్తా

పార్టీని బలోపేతం చేసేందుకు నేను సగం రోజు మీతో గడుపుతున్నాను. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు. అన్నా నేను కష్టపడ్డాను. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగు దేశం పార్టీనే.

కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి

ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు.

వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్

కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం అండగా ఉంటుంది

## భూసేకరణకు రైతులు సహకరించాలి...

**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నారాయణపేట జిల్లా మక్తల్.నియోజకవర్గం.భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం అందిస్తాం..మక్తల్ - పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వే కు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో చేపట్టిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నారాయణ పేట్ జిల్లా వాసుల దశాబ్దాల కళ అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ.. ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని



తెలిపారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలం తో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చగొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగితేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వే ని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కొల్పోయే రైతులకు వంద శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉ ంటుందని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ లో జరిగిన ప్రారంభ సదస్సులో ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

మంత్రి సీతక్క స్పష్టమైన వగ్దాటితో 15 నిమిషాలు సాగిన ప్రసంగానికి కరతాల ధ్వనులతో అభినందించిన కేంద్ర మంత్రి, అన్ని రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు మంత్రి సీతక్క గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నీటి ఎద్దడి మరియు ప్రాముఖ్యత గురించి పూర్తి అవగాహన వున్న నాయకురాలు. ప్రజల కొరకు చేసిన విప్లవ ఉద్యమంలో నీటి వాట మరియు నీటి ఎద్దడి గురించి పోరాటం చేసిన చరిత్ర సీతక్క ది. మాజీ నక్సలైట్ సీతక్క రాజ్యాంగబద్ధ హోదాలో నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా రాజస్థాన్ లో జరిగిన ప్రారంభ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదని..అది మానవాళి మనుగడకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కుని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే అన్నారు. పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో తాగు నీటి కొరతను తీర్చేందుకు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ తాగు నీటి సరఫరాను పెంపొందించడంలో పంచవర్ష ప్రణాళికలు ఎంతో దోహద పడ్డాయని మంత్రి సీతక్క గుర్తు చేశారు. కేంద్రంలో గత ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించడం వల్ల 1980 నాటికే.. 83% గ్రామీణ ప్రాంతాలకు కనీసం ఒక తాగునీటి వనరు అందుబాటులో కి వచ్చిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ నేషనల్ డ్రింకింగ్ వాటర్ మిషన్ (ఆర్ జి ఎన్ డి డబ్ల్యు ఎం), నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రాం (ఎన్ ఆర్ డి డబ్ల్యు పి) వంటి కార్యక్రమాలుసురక్షితమైన మంచినీటిని అందించడానికి కృషి చేసాయని తెలిపారు. దానికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి నల్లా నీళ్లిచ్చే పథకాన్ని అమలు పరుస్తోందన్నారు మంత్రి సీతక్క. ప్రతి వ్యక్తికి సురక్షిత మంచి నీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ నీటి సరఫరా (ఆర్.బ్ల్యూ.ఎస్) వ్యవస్థను వేల కోట్ల ఖర్చుతో అప్పటి ప్రభుత్వాలు బలోపేతం చేశాయని గుర్తు చేశారు. ఇందులో బాగంగా 1,59,312 చేతి పంపులను, 14,054 సింగిల్ విలేజ్ స్కీమ్‌లు (ఎస్ వి ఎస్), 149 మల్టీ విలేజ్ స్కీమ్‌లు (ఎం వి ఎస్), వేలాది పైప్డ్ వాటర్ సప్లై (పిడబ్ల్యూఎస్) స్కీంలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, లక్షలాది నల్లా కనెక్షన్లతో ప్రజల తాగు నీటి అవసరాలు తీర్చాయన్నారు. అయితే గతంలో ఉన్న తాగు నీటి సరఫరా పథకాలు, మౌలిక సదుపాయాలను అనుసంధానం చేస్తూ ప్రతి మనిషికి రోజుకు సగటున వంద లీటర్ల నీటిని సరఫరా చేసే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం 2016 లో మొదలయ్యిందని చెప్పారు. రూ. 28 వేల కోట్ల రుణాలతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది, మరింత పటిష్ట పరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మరీ ముఖ్యంగా తమ ప్రభుత్వం తాగునీటి స్థిరీకరణ లక్షంగా పనిచేస్తుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి నీటిని సరఫరా చేసే క్రమంలో కొన్ని సార్లు సమస్యలు తలెత్తుతున్నాయని, ఆయా రిజర్వాయర్లలో నీటి కొరత తలెత్తినప్పుడు మిషన్ భగీరథ వ్యవస్థ నిరూపయోగంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందుకే లోకల్ సోర్స్ లను వినియోగించుకునేందుకు వీలుగా సమీపంలోని నీటి వనరులను గుర్తించి తాగు నీటి అవసరాలను వాడుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉదాహరణకు, తన ములుగు నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు, గూడాలకు




దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలేరు రిజర్వాయర్ నుండి తాగునీటిని పంపింగ్ చేస్తున్నారని...అక్కడ, నీటి మట్టం తగ్గినప్పుడు ఎక్కువ దూరం పంపింగ్ చేయడం సాధ్యం కావడం లేదన్నారు. అందుకే తన నియోజకవర్గానికి సమీపంలో ఉన్న ఉన్న పాకాల సరస్సు వద్ద ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని పంపింగ్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. వేయి కోట్ల వ్యయంతో అనేక నియోజకవర్గాలకు తాగు నీరిచ్చేలా 18 ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు. గత వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా స్థానిక వనరుల నుంచి నీటిని ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం రూ.300 కోట్లు వెచ్చించిందన్నారు. భారీ వర్షాల కారణంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు తీవ్రంగా దెబ్బతిన్నా... తాత్కాలిక ప్రాతిపదికన స్థానిక వనరుల నుండి తాగు నీటిని అందించడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పారు. మిషన్ భగీరథ ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మొబైల్ యాప్ ద్వారా నీటి సరఫరా, నిర్వహణ వ్యవస్థను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం 24గంటల పాటు పనిచేసేలా టోల్ ఫ్రీ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అయితే మిషన్ భగీరథను మరింత పటిష్టపరిచేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం ఆర్థిక చేయుత నివ్వాలని కోరారు మంత్రి సీతక్క. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ. 28 వేల కోట్లను బ్యాంకుల నుంచి రుణాల రూపంలో తీసుకున్నామన్నారు. ఏటా రూ. 1,185 కోట్లను వార్షిక వడ్డీ ల రూపంలో చెల్లించాల్సి వస్తుందన్నారు.ఇవి కాకుండా నిర్వహణ, విద్యుత్ ఖర్చుల కోసం ఏటా రూ. 1,527 కోట్లను వెచ్చిస్తున్నామని తెలిపారు. బ్యాంకులకు వార్షిక చెల్లింపులు, కొత్త ప్రాజెక్టులు, కనెక్షన్ల కోసం మొత్తంగా ఏటా రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ ప్రభుత్వం వేల కోట్లు వెచ్చిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలే తప్ప ఇప్పటి వరకు నిధులు రాలేదని మంత్రి సీతక్క గుర్తు చేసారు. అందుకే గతంలో నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన చేసిన విధంగా కనీసం రూ. 16 వేల కోట్లను తెలంగాణకు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. మంత్రి సీతక్క గారు స్పష్టమైన వగ్దాటితో 15 నిమిషాలు సాగిన ప్రసంగానికి కరతాల ధ్వనులతో కేంద్ర మంత్రి, అన్ని రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు అభినందించారు

# తునికాకు ప్రూనింగ్ చేపట్టాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : ఏజన్సీ లోని దళిత,గిరిజన పేదలకు వేసవి కాలం ఉపాధి పొందే తునికాకు సేకరణ కై కార్యాచరణ చేపట్టాలని,అందులో భాగంగా తునికాకు ప్రూనింగ్ ను వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు చిరంజీవి నేతృత్వంలో బుధవారం స్థానికి ఎఫ్ఆర్ఓ మురళికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన పేదలు తునికాకు సేకరణతో ఆదాయం పొందుతారని తెలిపారు. స్పందించిన ఎఫ్ఆర్ఓ మురళి మీ వినతి




పత్రాన్ని అటవి శాఖ జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముళ్ళగిరి గంగరాజు,సోడెం ప్రసాద్,మడిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కు ఈసారి ఆ 11 సీట్లు కూడా రావుకేంద్ర మంత్రి పెమ్మసాని



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

ఏపీ వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్కు ఆ 11 సీట్లు కూడా రావని, ఒక్క సీటుకే పరిమితమవుతారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. 'జగన్ భాష, వ్యవహారంతో వైసీపీకి కష్టాలు తప్పవు. ఆయన హయాంలో వైసిపినేతలతో చేయకూడని పనులు చేయించారు. వాటిపైనే ఇప్పుడు వారిపై కేసులు పెడుతున్నారు. ఇందులో తప్పేముంది? రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారు' అని ఆయన పేర్కొన్నారు.

## రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష



**తిరుపతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

ఘనస్వాగతం పలికిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉదయం తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో భేటీ కానున్న మంత్రి లోకేష్ అనంతరం బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం మధ్యాహ్నం ఎస్వీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించనున్న మంత్రి లోకేష్ సాయంత్రం ఆశా కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్

## మొక్కజొన్న పంటలను క్షేత్ర స్థాయి పరిశీలించిన మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి

**అన్నదాలకు అండగా ఉండాలని ప్రజలకు పిలుపు**

**ఆర్గనైజర్ల వందల కోట్ల అక్రమాల పైన విచారణ చేపట్టాలని డిమాండ్.**



**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

అన్నదాతలకు అండగా నిలవడం సమాజ సామాజిక బాధ్యత అని మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన వాజేడు మండలం లోని ఆరుగుంట పల్లి, వెంకటాపురం మండలం లోని రాచపల్లి, మొట్లగూడెం గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంటలను క్షేత్ర పరిశీలన చేశారు. ఆరుగుంటపల్లి రైతులు గత సంవత్సరం నుండి సింజెంట మొక్కజొన్న సాగు చేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు. గత ఏడాది ఇదే విత్తనం వేసి దిగుబడి రాక నష్టపోతే నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారని అన్నారు. ఈ ఏడాది కూడా రైతులు వేయబోమని చెప్పినప్పటికి దిగుబడి రాకపోతే నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చినట్టు ఆయన తెలియజేసారు. మాన్ సెంట్, హైటెక్, సింజెంట విత్తన కంపెనీల ఏజెంట్ల మాటలు నమ్మి మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపోయమని రాచపల్లి, మొట్లగూడెం రైతులు తెలిపినారని అన్నారు. రాజకీయ పార్టీల ముసుగులో ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తూ రాజకీయాల్లో కొనసాగడం సిగ్గు చేటన్నారు. రాజకీయాలను వ్యాపారాలుగా మార్చుకొని పబ్బం గడుపుతు న్నట్లు మండిపడ్డారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నేరుగా రైతు ఖాతాలోనే వేయాలని డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. మొక్క జొన్న కుంభకోణం పైన సమగ్రవిచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ని కోరినారు. రెండు మండలాల్లోని మొక్కోజొన్న రైతులు కలిసి కట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. నాయకులు కుంజ మహేష్, పాయం రాంబాబు, ప్రవీణ్, పర్శిక సురేష్ మొక్కజొన్న రైతులు ఉన్నారు..

## ఓబులవారిపల్లి విద్యుత్ శాఖ అధికారులపై ముఖ్యమంత్రి కి ఫిర్యాదు.




**ఉమ్మడి అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్**

గత 14 నెలలుగా ఓబులవారిపల్లి మండలము గొబ్బూరి వారి పల్లి గ్రామంలో ఉన్న ఎ.పి.ఎస్పి.డి.సి.ఎల్ 33/11/కె.వి సబ్‌స్టేషన్ లో ప్రారంభం నుండి షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేయించుకుని ఒక్క పైసా కూడా వేతనం చెల్లించకుండా ఇప్పుడు నన్ను డ్యూటీకి రావద్దని చెబుతూ ఆ పోస్టును మరొకరికి లంచాలు తీసుకుని ఇచ్చేందుకు ఓబులవారిపల్లె విద్యుత్ శాఖ ఏఈ కిరణ్, ఏడిఈ భాస్కర్ రావు, డి ఈరాజశేఖర్ రెడ్డిలు తనను వేధింపులకు గురి చేస్తున్నారని రాజంపేట మండలం శేషమాంబపురం గ్రామానికి చెందిన పసుపులేటి గంగాధర సాయి ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి సీఎండి లతోపాటు విజయవాడ, అన్నమయ్య జిల్లా లేబర్ కమిషనర్ లకు ఫిర్యాదు చేసినట్లు మీడియాకు తెలిపారు. గతంలో ఎ.పి.ఎస్పి.డి.సి.ఎల్33/11/కె.వి ఓబులవారిపల్లి మండలం గొబ్బూరు వారి పల్లె సబ్స్టేషన్లో తనను షిఫ్ట్ఆపరేటర్ గా నియమించేందుకు ఇప్పుడు వేధిస్తున్న ఏఈ కిరణ్, ఏ డి ఈ భాస్కర రావు, రాజంపేట డి ఈ రాజశేఖర్ రెడ్డి లు తన పేరును సిఎండికి ప్రతిపాదించి ఒక నెల శిక్షణ ఇచ్చిన తర్వాత తనను 08-03-2024 న విధుల లో నియమించారని పేర్కొన్నారు. అప్పట్లో నేను లాంగ్ పుస్తకం ద్వార విధులుల్లో చేరి ఆ రోజు నుండి ఈరోజు వరకు విధులు నిర్వహిస్తున్నాని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన పత్రంలో పేర్కొన్నారు. తనతో పాటు షిఫ్ట్ ఆపరేటర్లుగా వర్క్ చేస్తున్నరెడ్డిపల్లి , బాలపల్లి సబ్ స్టేషన్ లో ఉన్న వారందరికి జీతాలు వచ్చాయి కాని గొబ్బూరు వారి పల్లె సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న మాకు మాత్రమే వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఈ, ఏ డి ఈ, డి ఈ లు లంచాలు తీసుకుని అభిషేక్ అనే మరొక యువకుడిని 02-02-2025 నుండి మా సబ్ స్టేషన్ లోకి పంపించి అక్కడ నువ్వు డ్యూటీ చెయ్ అని అతని చేత ప్రతిరోజు లాంగ్ పుస్తకం లో మా తర్వాత సంతకాలు చేయించుకుంటూ. సబ్షేషన్లో ఉన్నటువంటి లాంగ్ పుస్తకాన్ని తన ఇంటికి తీసుకెళ్లి ఈరోజు నన్ను డ్యూటీకి రావద్దని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని తెలిపారు. ఈరోజు నుంచి సబ్ స్టేషన్ లో డ్యూటీ చేసేవారు ఒక తెల్ల కాగితం లో సంతకాలు పెట్టుకుని తనకు ఇస్తే ఆ పేర్లను లాంగ్ పుస్తకంలో తాను నమోదు చేస్తానని చెప్పారని తెలిపారు. దీంతో నన్ను డ్యూటీకి ఎందుకు రావద్దని చెబుతున్నారని ఏఈ ని, ఏడీలను అడుగగా వారు రాజంపేటలో ఉన్నటువంటి డి ఈ ని అడగాలని చెప్పారన్నారు. నేను వెంటనే డి ఈ కార్యాలయానికి చేరుకుని డిఈని అడగగా నేను ఎవరికి ఏమీ చెప్పలేదని తనకు ఏమీ తెలియదని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తనను విధులలోకి తీసుకుని నా జీతంనాకు మంజూరు చేయాలని విన్నవించారు. లేనిపక్షంలోనాకు ఆత్మహత్యేశరణ్యం అనే పేర్కొన్నారు. నా ఆత్మహత్యకు ఏఈ కిరణ్ ,ఏడీఈ భాస్కర్ రావు,డిఈ రాజశేఖర్ రెడ్డిలు కారణం అవుతారని ఇందులో ఎటువంటి అనుమానంలేదని కనుకనాఈ లేఖనునా యొక్క మరణవాంగ్మూలముగా పరిగణించి..నా మరణాంతరం అయిన నాకు న్యాయం చేయాలని నా చావు అందరికి కనువిప్పు కావాలిఅని తెలియచేసుకుంటున్నానని సీఎంకు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## గాజువాక వైయస్సార్సీపీ ఇన్చార్జిగా నియమితులైన దేవనరెడ్డికి 87వ వార్డు వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు అభినందన ప్రశంసలు



**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి, పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలలో నడుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు నేనున్నానని నడుం బిగించి అనత కాలంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి, స్థాపించిన అతి చేరువలోనే అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు, జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు అనేది ఉంటుందని, అదే తరుణంలో తిప్పల దేవన రెడ్డికి గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా నియమితులైన శుభ సందర్భాన్ని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 87వ వార్డు వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన తిప్పల దేవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించి పోలబొక్కే అందజేసి కృతజ్ఞతల తెలియజేశారు. సీనియర్ నాయకులు దుగ్గపు దానప్పలు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని, గాజువాక నియోజకవర్గం వైసీపీ పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండదండగా నిలిచి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజలకు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలవాలని కోరుకుంటున్నామని అలాగే మన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి గాజువాక నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇన్చార్జిగా నియమితులైయ్యారని తెలియజేశారు. అలాగే మన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి వారికి ఉన్న స్థానంలో నిలబడతారని మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, జగన్ సేవాదళ్ అధ్యక్షులు బోండా గోవిందరాజులు, 86 వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు ముద్దపు మురళీమోహన్, రాఘవ అప్పుడు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సేవాలాల్ ఆశయాలు సాధిద్దాం: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**సేవాలాల్ మహారాజ్ ఆలోచనలే గిరిజన ప్రాంతంలో ఐటీడీఏలు ఏర్పాటు:వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్**

**సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు అందరిపై ఉండాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**ఇల్లందు క్రాస్ రోడ్డులో ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి : గ్రీన్ ఎర్త్ సొసైటీ ఛైర్మన్ రమేష్ రాథోడ్**





**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

స్థానిక లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో గల హరిత కన్వెన్షన్ హాల్ సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక అధికారికంగా కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు,వైరాఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ సేవాలాల్ జయంతి కన్వీనర్ రమేష్ రాథోడ్,భూక్యా శ్రీనివాస్ నాయక్,యస్కె సాబీర్ పాషా, నాగ సీతారాములు, అన్నీ మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు అన్ని గిరిజన సంఘాల ఉద్యోగ,ఉపాధ్యాయ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమాన్ని పూజారి భోజ్యా నాయక్ జరిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడనీ.. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడలో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి బంజార బిడ్డ కృషి చేయాలని కోరారు. రాజకీయ హత్యలు లేని సామాజిక వర్గంగా, వ్యవసాయం ప్రధానంగా జీవించే బంజారాలతో నాకు ఏళ్లుగా అనుబంధం ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ అన్నీ కుల సంఘాల నాయకులు ఐక్యతతో వెనుక బడిన వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ....గోర్ బోలి గురించి, గిరిజన సంప్రదాయం గురించీ మరియు బంజారాలు పశు సంపద కావడంలో కృషీ చేశారని వివరంగా తెలిపారు. అనంతరం మహిళలతో సంప్రదాయ నృత్యం చేసారు. అదేవిధంగా ఇల్లందు క్రాస్ రోడ్డ వద్ద ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలినీ రమేష్ రాథోడ్ అన్నారు. క్రాస్ రోడ్డు లో ఠాను నాయక్ జంక్షన్,విగ్రహ ఏర్పాటు చేయాలనీ,జిల్లాకు గాను కలెక్టర్ కార్యాలయం సమీపంలో సేవాలాల్ బంజారా భవనం ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్ పాషా,నాగ సీతారాములు ఎల్ హెచ్ పి ఎస్ రాజేష్ నాయక్, బానోతు రమేష్ నాయక్ అడ్వాకెట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఏజెన్సీ పరిరక్షణ సమితి లాల్ సింగ్ నాయక్,బంజారా సంఘం దేవిలాల్,సేవాలాల్ సేన శివ నాయక్,కుషా నాయక్, కన్సిరాం నాయక్,భరత్ బానోత్,ఇస్లావత్ రాజేష్ నాయక్, గుగులోత్ భద్రు,పరమేష్ అలాగే టియస్ టిటి యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములునాయక్ ప్రధాన కార్యదర్శి,బాలకృష్ణ చౌహాన్, బాబూలాల్ నాయక్,అశోక్ చౌహాన్,భూక్యా రాంబాబు భాస్కర్ నాయక్,మాలోత్ నాగేశ్వరరావు, మంగీలాల్ భూక్యా శ్రీనివాస్, ఉపేందర్,రాంబాబు,రాజా యూటీఫ్ నాయక్, హీరోలాల్ నాయక్,రవి నునవత్,ఇస్లావత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి వెళ్ళే ధైర్యం లేకుంటే రాజీనామా చేయండి వైఎస్ షర్మిల

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఎమ్మెల్యేలు హాజరుకావడం లేదని విమర్శిస్తూ, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకుంటే వెంటనే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రతిపక్ష పార్టీగా మీ బాధ్యత నిర్వర్తించాలి!"

షర్మిల ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మాట్లాడుతూ, "ఈ సారి అయినా అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని" వైసీపీని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని ఆరోపిస్తూ, ప్రతీ హామీకి 90 కారణాలు చెబుతున్నారు, కానీ అమలు మాత్రం లేదు" అని ఆమె విమర్శించారు.

సూపర్ సిక్స్ కోసం బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి!"

ఈ నెల 28న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో సూపర్ సిక్స్ పథకాల కోసం పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని షర్మిల డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన మాట నిలబెట్టుకుంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

జగన్‌కు ప్రజల సమస్యలు పట్టవా?"







షర్మిల మరోసారి తన అన్న, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఘాటుగా స్పందించారు. "నేరస్థులను పరామర్శించేందుకు సమయం ఉంది, కానీ అసెంబ్లీలో పాలకపక్షాన్ని నిలదీయడానికి మాత్రం మొహం చెల్లదు" అంటూ జగన్‌పై విమర్శలు చేశారు.

ప్రజలు గెలిపిస్తే అసెంబ్లీలో లేకపోవడం సరికాదు!

ప్రజలు 11 మందిని గెలిపిస్తే శాసనసభకు రాకుండా మౌనం పాటిస్తున్న వైసీపీ నేతలకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదని" షర్మిల ఫైర్ అయ్యారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మ దినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగాశోభాయాత్ర





**నూగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టు హైకోర్టు పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,చత్రపతి శివాజీ అంటే సైన్యంలో మూడోవంతు ముస్లింలే నమ్మశక్యం కాని నిజాలు భారత చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించమని పేరు ఈ పేరు వింటే హిందూ యువతకు రోమా లు నిక్కబడుచుకుంటాయి మొగలుల దాడులను నుంచి హిందూ మతాన్ని రక్షించిన ఘనత ఆ మారాట యోధుడికి దక్కుతుంది. అని హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస్ రెడ్డి అన్నారు ప్రతి కార్యకర్త అత్యంత క్రమశిక్షణతో దేశం కోసం న్యాయం కోసం ధర్మంగా జీవించి, భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ దేశాలు ఎలుగెత్తి, చాటాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపు నుఇచ్చారు, ఆయన జయంతి సందర్భంగ కాషాయ జెండాల చేత బూని జై శివాజీ జై భవాని వెంకటాపురం పురవీధులలో శోభాయాత్ర అత్యంత సుందరంగా, ఘనంగా నిర్వహించారు. హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది బీజేపీ లీగల్ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి,వెంకటాపురం బిజెపి, మండల అధ్యక్షుడు రామెళ్ల రాజశేఖర్ ,జిల్లా కౌన్సిల్, మెంబర్ బొల్లె సునీల్,మండల కార్య దర్శి సాధన పల్లి విజయ్,మండల యువమో ర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్,కలవ చ ర్ల నవీన్, మడుగూరి వేణు మాధవ్, తదితర. నాయకులు కార్యకర్తలు ఛత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు భారత్ మాతా కి జై నినాదాలతో పురవీధుల గెస్ట్ హౌస్ సెంటర్ నుండి కనక దుర్గా దేవి గుడివరకు కిలోమీటర్లు శోభా యాత్ర నిర్వహించారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 5 వందల సంవత్సరాల తర్వాత అయోధ్య రామయ్య ఆలయం పునర్ నిర్మాణం చేపట్టి అయోధ్య రామయ్య ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు పొందారు అని, విశ్వ గురువుగా, ప్రధాన మంత్రి మోడీ పేరు తెచ్చు కున్నారని. కరోనా టైమ్ లో ఉచిత వ్యాక్సిన్ సరఫరా చేసి స్వదేశ , ఇతర దేశాల ప్రాణాలు కాపాడి అపర భక్త, రామదాసు గా పేరు ప్రఖ్యాతులు పొందారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు భారీ ఊరట



కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ ఊరట లభించింది. ముడా కుంభకోణం కేసులో సిద్ధరామయ్యకు లోకాయుక్త క్లీన్ చిట్ ఇచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాలు లేవని స్పష్టం చేసింది. ముడా కుంభకోణం కేసులో సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. అయితే ముఖ్యమంత్రి దంపతుల పాత్ర ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని లోకాయుక్త వెల్లడించింది.

## కొత్తగా 120 ప్రాంతాలకు విమాన సౌకర్యం!



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

ఏపీవచ్చే నాలుగున్నరేళ్లలో దేశంలో కొత్తగా 120 ప్రాంతాలకు విమాన సౌకర్యం కల్పించబోతున్నామని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్నాయుడు తెలిపారు. విమానాశ్రయాల నిర్మాణం, సీప్లేన్, హెలికాప్టర్లు.. ఇలా ఏదో ఒక రూపంలో కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. మంగళవారం గుంటూరులో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ (2025-26)పై ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో ఆయన మాట్లాడారు.

## మిర్చి యార్డ్ లో రైతులతో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి



గుంటూరు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

గుంటూరు మిర్చి యార్డ్ లో రైతులతో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్

## తిరుపతి శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయంలో నూతన ఇండోర్ హాల్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయంలో. నూతన ఇండోర్ హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

## అక్రమ మైనింగ్ పై విజిలెన్స్ దాడులు



పల్నాడు జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కొండ కావూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 219 నందు అక్రమంగా మైనింగ్ పెద్ద ఎత్తున జరుగుతుందని ఫిర్యాదు పై జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం పల్నాడు జిల్లా మైనింగ్ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి పల్నాడు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ అక్రమ మైనింగ్ కొరకు వినియోగిస్తున్న ఒక జెసిబి, రెండు టిప్పర్లను లారీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి చట్టపరమైన చర్యల కొరకు జిల్లా మైనింగ్ అధికారులకు అప్పజెప్పడం జరిగినది.

## పోస్టల్ జాబ్స్ రిక్రూట్మెంట్-202

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

దేశవ్యాప్తంగా 21,413 గ్రామీణ డాక్ సేవక్ పోస్టులు తెలంగాణలో 519 ఖాళీలు ఎలాంటి పరీక్ష లేకుండా టెన్త్ మార్కుల మెరిట్ లిస్ట్ ఆధారంగా నియామకాలు వయసు 18-40 ఏళ్ల మధ్య ఉండాలి చివరి తేదీ మార్చి 3 అప్లయ్ చేయడానికి క్లిక్ indiapostgdsonline.gov.in

## ఈ నెల 24 న పీఎం కిసాన్ నిధులు విడుదల ఈ కె వై సి తప్పనిసరి



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

పీఎం కిసాన్ 19వ విడత కింద రైతుల ఖాతాల్లో రూ.2000లను కేంద్ర ప్రభుత్వం ఈ నెల 24న జమ చేయనుంది. బిహార్లోని భాగల్పూర్లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోది ఈ నిధుల్ని విడుదల చేయనున్నారు. 19వ విడతలో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనున్నట్లు అధికారులు వెల్లడి ఈ నెల 24లోపు ఈ-కే వై.సి.పూర్తి చేసుకున్న వారు మాత్రమే అర్హులు అయితే ఈ పథకం కింద డబ్బులు పొందాలంటే రైతులు ఈ-కేవైసీ చేసుకోవడం తప్పనిసరి. జాబితాలో మీ పేరు చెక్ చేయడానికి క్లిక్ https://pmkisan.gov.in/BeneficiaryStatus_New.aspx

## కోర్టులో గుండెపోటుతో మరో అడ్వకేట్ మృతి



సికింద్రాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

సికింద్రాబాద్ కోర్టు ఆవరణలో ఉన్న బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేస్తుండగా గుండెపోటుకు గురైన అడ్వకేట్ వెంకటరమణ ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయిన అడ్వకేట్

## గాజువాక నియోజకవర్గం పలు వార్డులలో ఇళ్ల లేని నిరుపేదలకు ఇళ్ల దరఖాస్తులు పూరిస్తున్న సిపిఐ శ్రేణులు






గాజువాక,నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

గాజువాక నియోజకవర్గం గేటర్ విశాఖ నగరపాలక సంస్థ 64వ వార్డు గంగవరం గ్రామం, 72వ వార్డు చైతన్య నగర్ లో అర్హులైన పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల ముందు ప్రకటించే విధంగా అర్బన్ లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఇళ్ల స్థలాల అప్లికేషన్లు పూరించే కార్యక్రమం గాజువాక నియోజకవర్గం సిపిఐ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సత్యనారాయణ, పల్లేటి పోలయ్య, ఉషా ఆనంద్ గాజువాక సిపిఐ కార్యకర్తలు నాయకులు పాల్గొని ప్రజల పూరించిన దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార అధికార దాహంతో ప్రజలకు సమకూర్చలేని హామీలతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని, అధికారం వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ద్వంద వైఖరి అవలంబిస్తుందని, ఇచ్చిన హామీలను నెరవేర్చే అంతవరకు ప్రజల పక్షాన నిలబడి ప్రజలతో మమేకమై భారత కమ్యూనిస్టు పార్టీ తమ కర్తవ్యంలో భాగంగా ఉద్యమాలు నిర్వహిస్తామని, శతాబ్ది సంవత్సరాల చరిత్ర ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తూ అలసట లేని ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## విద్యుద్ఘాతంతో ఔట్ సోర్సింగ్ విద్యుత్ కార్మికుడి మృతి





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్మేడ్చల్ జిల్లా: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి ఆర్ ఎల్ నగర్ లో విద్యుద్ఘాతంతో ఔట్ సోర్సింగ్ కార్మికుడి మృతి చెందాడు,యాదాద్రి జిల్లా బీబీ నగర్ మండలం రాయరావు పేటకు చెందిన రొంపి లక్ష్మీనారాయణ 36 అనే వ్యక్తి విద్యుత్ విభాగంలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు అయితే రాంపల్లి ఆర్ ఎల్ నగర్ లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతం తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.

## అయోధ్య ఆలయం రికార్డు ఆదాయం



అయోధ్య/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19 దేశంలో అత్యధిక ఆదాయాల ఆలయాల జాబితాలో అయోధ్య బాలరాముడి ఆలయం రికార్డు స్థాయి కానుకలతో మూడో స్థానానికి చేరింది. ఆదాయంలో షిర్డీ, వైష్ణోదేవి ఆలయాలను బాలరాముడి అయోధ్య మందిర్ అధిగమించేసింది. దేశంలో అత్యధికంగా ఆదాయం అందుతున్న 10 ఆలయాలలో అయోధ్య మూడవ స్థానానికి చేరింది. అయోధ్యలో నూతన రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ 2024, జనవరి 22న జరిగినప్పటి నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇక్కడకు వచ్చిన రామభక్తులంతా ఆలయానికి భారీగా విరాళాలు ఇవ్వడంతో పాటు పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకుంటున్నారు. అయోధ్య ఆలయానికి అందుతున్న కానుకలు స్వర్ణదేవాలయం, వైష్ణోదేవి, షిర్డీ ఆలయాలకు మించిన రీతిలో అందుతున్నాయి. తాజాగా కానుకల విషయంలో అయోధ్య అటు షిర్డీ. ఇటు వైష్ణోదేవి ఆలయాలను దాటేసింది. ప్రస్తుతం యూపీలో జరుగుతున్న కుంభమేళాకు వచ్చిన భక్తులు అయోధ్యకు వచ్చి బాలరాముణ్ణి దర్శించుకుంటున్నారు. ఈ నేపధ్యంలో బాలరాముడి ఆదాయం పెరిగింది. గడచిన ఏడాదిలో అయోధ్యకురూ. 700 కోట్లు అదాయం లభిస్తే, షిర్డీ ఆలయానికి ఏటా రూ. 450 కోట్ల వరకూ ఆదాయం సమకూరుతంది. వైష్ణోదేవికి రూ. 400 కోట్ల వరకూ ఆదాయం వస్తుంది. మహాకుంభమేళా ప్రారంభమయ్యాక రూ.15 కోట్ల ఆదాయం సమకూరింది. బాలరాముడి ప్రతిష్టాపన నుంచి నేటివరకు 13 కోట్ల మంది బాలరాముణ్ణి దర్శించుకున్నారు. తాజాగా తిరుపతిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వేన్షన్ ఆండ్ ఎక్స్ పో సదస్సులో భారతదేశ పర్యాటక రంగంలో ఆలయాల ఎకానమీ విలువ రూ.6లక్షల కోట్లుగా పేర్కొనడం ఈ సందర్భంగా గమనార్హం. ఈ లెక్కన భవిష్యత్తులో ఆలయాల ఆర్థిక శక్తి మరింత బలపడనుందని భావిస్తున్నారు.

## నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్

### ఆరు నెలల తర్వాత పార్టీ కార్యాలయానికి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19 హైదరాబాద్ ఆరు నెలల సుదీర్ఘ విరామం తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు రానున్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల మాజీ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లు కలుపుకొని సుమారు 400 మందికి ఆహ్వానం పంపారు. ఈ భేటీలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు చేపట్టాల్సిన రాజకీయ కార్యకలాపాలపై కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా టీఆర్ఎస్ పేరిట ఆవిర్భవించిన బీఆర్ఎస్ వచ్చే ఏప్రిల్ 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుండటంతో సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే రెండు నెలల పాటు పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపేలా సన్నాహక కార్యక్రమాలు ఉంటాయని పార్టీ నేతలు భావిస్తున్నారు. సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూలు ప్రకటించే అవకాశముంది.

# కీసరగుట్ట(కేసరగిరిక్షేత్రం)బ్రహ్మోత్సవా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండాఏర్పాట్లు పూర్తి చేయాలి అదనపు కలెక్టర్.....

నివాస్ న్యూస్ / మేడ్చల్

మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి క్షేత్రం) శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయంలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యం కల్పించాలనిసూచించారు. మహాశివరాత్రితో పాటు అంతకు ముందు, తర్వాత రోజుల్లో సైతం భక్తులు ఎక్కువగానే వస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది సైతం ఎక్కువ మందికి స్వామి వారి దర్శనం కలిగేలా చూడాల్సిందిగా సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వృద్ధులకు, దివ్యాంగుల కోసం ఆటోలను అందుబాటులో ఉంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో మున్సిపాలిటి అధికారు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా




చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే గుట్ట కింద ఉన్నచెరువు దగ్గర గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. అత్యవసర విభాగాలైన పోలీసు, ట్రాఫిక్, విద్యుత్తు, ఫైర్, మెడికల్, శానిటేషన్ విభాగాలలో మూడు షిఫ్టులలో విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ వెబ్సైట్నుఅదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ప్రారంభించారుఈ సమావేశంలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, పోలీసు, విద్యా, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆశా జ్యోతి పవన్ కల్యాణ్ ఉండవల్లి మెరుపుల

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 19

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మెరుపులు మెరిపించారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని చెప్పుకొచ్చారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం తనకు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై పట్టుబట్టి.. మరీ భక్తులకు క్షమాపణలు చెప్పించడం ద్వారా.. బాధితులకే కాకుండా.. అందరికీ సంతోషం కలిగించిందన్నారు. ఇక, రాష్ట్ర విభజన హామీలు.. రావాల్సిన బకాయిలను సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని ఉండవల్లి పేర్కొన్నారు. కేంద్రంలో కూటమిగా ఉన్నందున.. ఇప్పుడు వాటిని సాధించుకునే అవకాశం టీడీపీ, జనసేనలకు ఉందన్నారు. పైగా.. ఈ విషయంలో పవన్‌కు ఎక్కువగా అవకాశం ఉందని ఉండవల్లి తెలిపారు. సనాతన ధర్మ దీక్ష చేయడం, ఆలయాలు దర్శించడంపై ఎవరో కొందరు విమర్శలు గుప్పించినంత మాత్రాన .. పవన్ కల్యాణ్ తన పంథానేమీ మార్చుకోబోడని అన్నారు. ఎన్నికలకు ముందు.. కాపు నాయకులే ఆయనను తప్పుబట్టినా.. తన మార్గాన్ని తాను కొనసా,గించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏపీలోని టీడీపీ, జనసేనలపై బీజేపీ ఆధారపడి ఉందన్న ఉండవల్లి.. దీనిని వాడుకుని రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, విభజన హామీలను సాధించుకోవాలని పవన్‌కు సూచించారు. చంద్రబాబు ఆలోచనలు, వ్యూహాలు ఎవరూ అంచనా వేయలేరని, ఏం



చేసినా.. రాష్ట్రం బాగుండాలనే తపన ఉంటే ఇప్పుడు కాకపోతే.. మున్ముందు అయినా ఫలిస్తుందని ఉండవల్లి తెలిపారు. పవన్ కల్యాణ్ తలచుకుంటే రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజలకు కూడా ఉందని తెలిపారు. విభజన హామీల సాధనపై ఏం చేస్తే బాగుంటుందో పవన్ కు తాను లేఖ రాసినట్లు ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పారు.

రాజకీయాల్లోకి రాను!

ఇక, రాజకీయాల్లో రీ ఎంట్రీ ఇచ్చే విషయంపై స్పందించిన అరుణ్ కుమార్.. తనకు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదన్నారు. పైగా.. తాను ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నానన్నారు. ఏ సమస్య వచ్చినా.. మాట్లాడుతున్నట్టు తెలిపారు. రేపు ఏదైనా పార్టీలోకి చేరితే.. ఆ పార్టీ తరఫున మాట్లాడాల్సి ఉంటుందన్నారు. ఇక, సాకే శైలజానాథ్ వంటివారు వైసీపీలో చేరడంపై.. స్పందిస్తూ.. ఎవరి ఇష్టం వారిదని, వైసీపీలో చేరినంత మాత్రాన ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు.

# ఆర్థిక సాయం అందించిన జెడ్ పి హెచ్ ఎస్ చింతగట్టు పాఠశాల ఉపాధ్యాయులు మేడం పిల్లలు

హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 19 న్యూస్ ఈరోజు జడ్.పి. హెచ్.ఎస్ చింతగట్టు పాఠశాలలో చదువుతున్న జహీరాభి మునిపల్లి వాస్తవ్యురాలు ఒక యాక్సిడెంట్ లో పెద్ద గాయాలు అయ్యి వాళ్ళ అమ్మకు మరియు అక్కకు కూడా గాయాలు అయ్యి వాళ్ల అమ్మ లేవలేని పరిస్థితిలో జహీ రాబి పాఠశాలకు రాలేని పరిస్థితిలో ఉన్నందున కుటుంబ పరిస్థితులు బాగాలేక అమ్మాయి కూలికి పోతున్నది కావున మా పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయురాలు పద్మ, అన్నపూర్ణ మేడం వెంకట్ రెడ్డి శరత్ బాబు శేషగిరి శిరీష మేడం పూర్ణచంద్ర ప్రసాద్ ముజీబ్ పాషా నవీన్ కుమార్ అర్పిత మేడం ప్రభాదేవి మరియు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి ఆ కుటుంబానికి ఒక నెల భోజనార్థమై సామాగ్రి అందజేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయముగా రూపాయలు 5555 సహాయం చేయడం జరిగింది




# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి : సిఐ రామాంజులు

మంత్రాలయం (కర్నూలు) నివాస్ న్యూస్ ప్రతినిధి సైబర్ నేరాల పై ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సిఐ రామాం జులు సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు ఈవ్ టీజింగ్ లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఇక అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కి ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు. అనధికారికంగా వచ్చిన లింక్ లను క్లిక్



చేయవద్దని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, రుణాలు మంజూరు చేస్తామని, కెవైసి అప్డేట్ అంటూ, స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టాలని, తక్కువ ధరకు విలువైన వస్తువులు వస్తాయని వంటి ఇతర ప్రలోభాలకు గురి చేస్తున్నారని అలాంటి ఆన్‌లైన్ మోసాలకు మోసపోవద్దని తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్ వచ్చినా ? లేదా మోస పోయినా గంట లోపు 1930 కు వెంటనే ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే మోస పోయిన డబ్బును తిరిగి పొందేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు.


# మృణాల్ ఠాకూర్ తో వైజయంతీ లేడీ ఓరియేంటెడ్!



సీతారామం' హిట్ తో మృణాల్ ఠాకూర్ ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. సీత పాత్రలో అమ్మడు ఒదిగిపోయిన వైనం ఆద్యంతం మెప్పించింది. అచ్చంగా సీతనే దిగొచ్చిందా? అన్నంతగా ప్రేక్షకుల్ని అలరించింది. దీంతో ఈ మరాఠీ బ్యూటీకి లేడీ ఓరియేంటెడ్ ఆఫర్లే తలుపు తడుతున్నట్లు ప్రచారం సాగుతుంది. ఒక్క హిట్ కే కథానాయిక ప్రాధాన్యం గల సినిమాలా? అని ఒకింత షాక్ అయినా నమ్మాల్సిన నిజంగానే కనిపిస్తుంది. వాస్తవానికి సీతారామం రిలీజ్ అయిన మరుక్షణమే వెబ్ మీడియా ఈ తరహాతో కథనాలు వెడెక్కించింది. కానీ ప్రాజెక్ట్ అధికారికం కాకపోవడంతో ప్రచారంగానే మిగిలిపోయింది. అయితే తాజా అప్ డేట్ అంతకు మించి కనిపిస్తోంది. మృణాల్ తో ఏకంగా అగ్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ నే ఓ లేడీ ఓరియేంటెడ్ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం మృణాల్-నిర్మాణ సంస్థ మధ్య స్క్రిప్ట్ చర్చలు జోరుగా సాగుతున్నాయి... వీలైనంత వేగంగా ఆ పనులు పూర్తిచేసి సినిమా ప్రారంభించాలని భావిస్తున్నారు. కొన్నాళ్లగా అశ్వీని దత్ కుమార్తెలిద్దరు సంస్థని హిట్ కంటెంట్ తో పరుగులు పెట్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ బ్యానర్ లాక్ చేసిన స్టోరీ కి హిట్ తప్ప మరో ఆప్షన్ లేకుండా చేస్తున్నారు. ఇదే బ్యానర్లో కొత్త వాళ్లని సైతం పరిచయం చేసి హిట్ అందుకోవడం ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈనేపథ్యంలో మృణాల్ కి మరోసారి లక్కీ ఛాన్స్ దొరికిందనే చెప్పాలి. స్టోరీ సహా మేకింగ్ పరంగా నూరుశాతం సానబెట్టే కంటెంట్ ని బయటకు వదులుతారు. ఇక నిర్మాణ విలువలు గురించి చెప్పాల్సిన పనిలేదు.

# ముద్దుగుమ్మ కెరీర్ ఖతం అయినట్లేనా...?

అక్కడ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. శ్రీలంక నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హిందీ రియాల్టీ షో ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయింది. శ్రీలంకలో టెలివిజన్ రిపోర్టర్‌గా పని చేసిన జాక్వెలిన్ తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. అక్కడ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కానీ ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి సినిమాల జోరు తగ్గింది. ముఖ్యంగా ఈమెకు వరుస ఫ్లాప్స్ పడటంతో పాటు, కేసులు చుట్టు ముట్టడంతో కెరీర్ పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. జాక్వెలిన్ కెరీర్ ఖతమేనా అనే చర్చ ప్రారంభం అయింది. బిగ్ గ్యాంబ్లింగ్ ఈ మధ్య కాలంలో జాక్వెలిన్ ఎక్కువగా సోషల్ మీడియాలో కనిపిస్తుంది. సినిమాల్లో అడపా దడపా సినిమాలు చేసినా అవి ప్రత్యేక పాత్రలు, ప్రత్యేక పాటలు మాత్రమే. దాంతో ఆమె కెరీర్‌లో తిరిగి పుంజుకుంటుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతుంది. గత ఏడాదిలో ఈమె చేసిన సినిమాలు తక్కువే ఉన్నాయి. అవి కూడా ఈమెకి పెద్దగా ఆఫర్లు తెచ్చి పెట్టే పరిస్థితి లేదు. ఆ కారణంగానే జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఈ ఏడాదిలో చేసే సినిమాలు ఎన్ని, ఆమెకు దక్కే సక్సెస్‌లు ఎన్ని అనే విషయంలో సందిగ్ధం నెలకొంది. సాధారణంగా ఒక హీరోయిన్ వరుసగా ఫెయిల్యూర్స్‌ను చవిచూస్తే కెరీర్ పరంగా డౌన్ ఫాల్ మొదలు అయినట్లే అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 2009లో మోడలింగ్‌తో కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు సుజోష్ ఘోష్ యొక్క ఫాంటసీ సినిమా అలాడిన్ కోసం ఆడిషన్స్‌కి వెళ్లింది. అక్కడ మొదలైన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ సినీ ప్రస్థానం కంటిన్యూ అవుతూ వచ్చింది. దాదాపు దశాబ్ద కాలం పాటు



వరుస సినిమాలు చేస్తూ వచ్చిన ఈ అమ్మడు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. పలు అవార్డులను రివార్డులను అందుకుంది. అంతే కాకుండా ఆ సమయంలోనే ఎన్నో షోల్లోనూ జాక్వెలిన్ కనిపించి మెప్పించింది. ఈమె నటించిన బాలీవుడ్ కిక్ 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చి అత్యధిక వసూళ్లు రాబట్టింది. హౌస్ ఫుల్ 3తో 2016లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె ఆ తర్వాత కూడా పలు సినిమాలతో సక్సెస్‌లను సొంతం చేసుకుంది. అయితే గత నాలుగు అయిదు సంవత్సరాలుగా ఈమె కెరీర్‌లో సాలిడ్ సక్సెస్ పడలేదు. ఐటెం సాంగ్స్ చేసినా పెద్దగా ప్రతిఫలం దక్కలేదు. దాంతో ఈ అమ్మడికి సినిమాల్లో ఆఫర్లు తగ్గాయి. ముందు ముందు ఈమెకు ఐటెం సాంగ్స్‌లోనూ ఆఫర్లు వచ్చే పరిస్థితి లేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మళ్లీ బుల్లి తెరపై ఈమె తన ప్రస్థానం మొదలు పెట్టాల్సి ఉంటుందేమో అని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాదిలో కనీసం ఒక్కటి లేదా రెండు సినిమాల్లో అయినా హీరోయిన్‌గా నటించి హిట్ కొడితేనే జాక్వెలిన్ కెరీర్ కొనసాగే అవకాశాలు ఉన్నాయి. లేదంటే కెరీర్ ఖతం అయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# బుట్ట బొమ్మను ఇలాంటి లుక్‌లో చూశారా ఎపుడైనా?

ఓవరాల్ గా ఈ ఫోటోషూట్ లో ఇది యూనిక్ లుక్ అనడంలో సందేహం లేదు. ముంబై బ్యూటీ పూజా హెగ్డే ఇటీవల చెన్నై సర్కిల్స్ లోనే ఎక్కువగా కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో ఈ బ్యూటీ నిరంతరం తన అభిమానులను అలరించేందుకు వరుస ఫోటోషూట్లతో ప్రత్యేక గేమ్ ని ప్లాన్ చేసింది. ఇటీవలే స్టైలిష్ బ్లేజర్ లో స్పెషల్ లుక్ లో కనిపించిన పూజా, ఇంతలోనే ఇప్పుడు ప్రఖ్యాత హెచ్.టి టైమ్ కవర్ షూట్ లో పాల్గొంది. ఈ కవర్ ఫోటోషూట్ కోసం పూజా మరింత బోల్డ్ గా మారింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. పూజా రకరకాల డిజైనర్ లుక్స్ లో కనిపించగా, వీటిలో పట్టీలతో రూపొందించిన ఒక ప్రత్యేకమై డిజైనర్ డ్రెస్ తనలోని హాట్ కంటెంట్ ని మరింత హైలైట్ చేసింది. ఓవరాల్ గా ఈ ఫోటోషూట్ లో ఇది యూనిక్ లుక్ అనడంలో సందేహం లేదు. పూజా హెగ్డే కు బాలీవుడ్ ఆశించిన విధంగా కలిసి రాలేదు. అక్కడ మంచి ఫలితాలు రాలేదు. అదే సమయంలో కోలీవుడ్ టాలీవుడ్ తనను ఆదుకున్నాయి. అయితే ఇటీవల భారీ పారితోషికం, ఇతర డిమాండ్ల కారణంగా పూజా తెలుగు చిత్రసీమలో ఉనికిని కోల్పోయింది.




## నివాస్ న్యూస్ సినిమా



మీనాక్షి క్యూట్ స్టైల్